తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
04 నవంబర్ 2025
పేజీలు : 10



Follow :

# చేప పిల్లలను చెరువుల్లో వదలాలి





**గద్వాల నడిగడ్డ, నవంబర్ 3(జనం సాక్షి)**
జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు, లక్ష్యం మేర చెరువుల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, ఇతర జలాశయాల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమంపై సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్,డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా వీటి పెంపకానికి రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయిం చినట్లు చెప్పారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగో లుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన కొన్ని జిల్లాల్లో చేప పిల్లలను చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈనెల 20లోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు వీటి ప్రయోజనం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్,ఐస్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు.ఆయా జిల్లాల్లోని స్థానిక శాసనసభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులను చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమంలో పాలుపంచుకునేలా అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 30% చేప పిల్లలను చెరువుల్లో వదిలి రాష్ట్రంలోనే ముందున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు రూ.2.50 కోట్ల నిధులతో 1.90 కోట్ల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి





**పటాన్చెరు నవంబర్ 3 (జనంసాక్షి)**
పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు టు బిహెచ్కె కాలనీ ని ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్‌తో కలిసి సందర్శించారు. కొల్లూరు టు బిహెచ్కెలో సీఎస్సార్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల పార్క్ నిర్మాణం పనులకు సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్‌లు శంకుస్థాపన చేయనున్నారు. మంత్రుల శంకుస్థాపన చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల, *మిగతా 2లో..*

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి




## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 03 (జనం సాక్షి):**
ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ వియేందిర బోయి అన్నారు. సోమవారం ఐడిఓసీ(కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా *మిగతా 9లో..*

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

## - 12 కిలోల గంజాయి స్వాధీనం
## - జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 3(జనం సాక్షి) :** :నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు,10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్‌సైకిళు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితుల వివరాలు వెల్లడించారు. కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 2న మధ్యాహ్నం 3 గంటల సమయంలో కృష్ణ మండలంలోని *మిగతా 9లో..*

# రైతు సంక్షేమానికి కృషి



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**ఉర్కొండ నవంబర్ 03, (జనం సాక్షి)**
ఉర్కొండ మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామంలో ఉన్న మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్తి పంటకు సరైన ధర లభించేలా, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించామని అన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పత్తిని విక్రయించి న్యాయమైన ధర పొందాలని సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావునీ కోరారు. స్థానిక అధికారులు, వ్యవసాయ *మిగతా 9లో..*

# బీమా ఉంటే ధీమాగా జీవించవచ్చు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 03 (జనం సాక్షి):** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే , స్వయంగా వ్యాపారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వీధి వ్యాపారులకు తై బజార్ రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రజలను కోరారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకే మీ పిల్లలు ఎంత వరకు చదువుతామంటే అంత వరకు చదివించాలని చెప్పారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆరోగ్య బీమా ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా




జీవించగలరని, అందరూ ఆరోగ్య బీమా పొందాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, ఇందిరమ్మ రాజ్యం లో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తామని స్పష్టం చేశారు . ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మాకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జ్ గోనెల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చిన్న, ఉమర్ , మునీర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం సభ్యులు ఎం చందు, ఎన్ వెంకటేష్, ఆంజనేయులు , అన్నపూర్ణ, జగదీష్, సి.కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వినతి

**రేవల్లి, నవంబర్ 03 (జనంసాక్షి)** బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు బీసీ-ఎస్సీ-ఎస్టీ జేపీసీ ఆధ్వర్యంలో తేదీ 03-11-2025 సోమవారం రేవల్లి మండల ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు రిజర్వేషన్ బిల్లు తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌండ్ల ఎల్ల స్వామి, రేవల్లి మండల అధ్యక్షులు బైండ్ల ఎల్ల స్వామి, రేవల్లి మండలం కోశాధికారి గురగాళ్ల కుర్మయ్య, తల్పునూర్ గ్రామ ఉపాధ్యక్షులు వడ్డమాన్ సుల్తాన్, బీసీ,ఎస్సీ, ఎస్టీ - జేపీసీ ఇంచార్జ్ వాడల కురుమన్న , బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్వప్న భాస్కర్ ఆర్థికసాయం



**రేవల్లి, నవంబర్ 03 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన వెంగళాయిపల్లి బాబు తండ్రి వెంకటయ్య, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి బాధితుడి తండ్రి వెంకటయ్యకు 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నగళ్ళ లక్ష్మణ్, గంధం నాగరాజు, ద్యారపోగు నాగరాజు, టైలర్ కుమార్, శివ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**మాగనూర్ నవంబర్ 3 (జనం సాక్షి)** మండలంలోని నల్లగట్టు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయచూరు నుండి హైద్రాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు, గుడబల్లూర్ నుంచి టూవీలర్‌పై నా వస్తున్న కర్ణాటక రాష్ట్రం దుపల్లి వాసులు నల్లగట్టు దగ్గర టూవీలర్ను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయలయ్యాయి. అటువైపు వెళుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య ,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, లు గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## 9వ షెడ్యూల్ చేర్పు కొరకై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలి

**- బీసీ - రిజర్వేషన్ల సాధన సమితి మండల బాధ్యులు బాలరాజ్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్**

**రేవల్లి, నవంబర్ 03 (జనంసాక్షి)** బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆదేశాల మేరకు నేడు 42% బిసి రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలు, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పు చేసి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో సోమవారం గోపాల్ పేట మండల ఎమ్మార్వోకి బాలరాజ్, శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి, ఆ బిల్లును అసెంబ్లీలో ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఏడు నెలలు గడుస్తున్నా, కేంద్ర ప్రభుత్వం ఆ యొక్క బిల్లును ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టడం జరిగింది. మరి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేసి బీసీ సమాజానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ నాయకులు గంధం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్లు చేసి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి బీసీ సమాజానికి న్యాయం చేయాలని, అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ విధులు 40,000 కోట్లు సంపూర్ణంగా వినియోగించి బీసీలకు న్యాయం చేయాలని ప్రభుత్వం పరంగా ఉన్న అన్ని నామినేటెడ్ పోస్టుల్లో జనాభాకు తగ్గట్టు పదవులు అన్ని వర్గాలకు కల్పించాలని పేర్కొన్నారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో భారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం ధన్వాడ నాగరాజు యాదవ్, పర్వతాలు యాదవ్, నాగరాజు యాదవ్, నాగరాజు, జాక్ నాయకులు బంకల ఎల్లయ్య, మన్యం, లక్ష్మణ్, వెంకటయ, కిరణ్మి విధ బిసి సంఘాలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

పార్క్ స్థలాలను కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేడు జరగనున్న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా టు బిహెచ్కెలో నివాసం ఉంటున్న లబ్దిదారులతో కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డిలు సమావేశమయ్యారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు టు బిహెచ్కె ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డిలు లబ్దిదారులకు తెలిపారు. సోమవారం జరగనున్న శంకుస్థాపన సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, డిఇఒ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**కౌన్సిలర్ బుక్క మహేష్**

**జడ్చర్ల, నవంబర్ 3 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ బుక్క మహేష్ అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సోమవారం జడ్చర్ల డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల దినోత్సవంలో కౌన్సిలర్ బుక్క మహేష్ పాల్గొని 2వ వార్డులో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ డిఈకి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా 2వ వార్డులో ఉన్న లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని, లో వోల్టేజీ సమస్యతో కావేరమ్మపేటలోని గుల్షన్ నగర్, హనుమాన్ వీధిలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి



త్రీఫేస్ సప్లై ఇవ్వాలని, గ్రామ చావిడి, ఆదర్శనగర్ లలో రోడ్ల మధ్యన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, అలాగే కాలనీలలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించాలని, వార్డులో కిందికి ఉన్న వైర్లను బిగుతుగా చేయాలని కోరారు. సంబంధిత అధికారులు స్పందించి వార్డులో ఉన్న లోవోల్టేజీ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

## చేప పిల్లలను చెరువుల్లో వదలాలి

375 చెరువులు ఉండగా ప్రస్తుతం 236 చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మిగతా చెరువుల్లోనూ నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో స్పష్టత తీసుకొని,వాటిలోనూ చేప పిల్లల పెంపకానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు టీ మత్స్య మొబైల్ యాప్ గురించి ఇప్పటికే జిల్లాలో అవగాహన కల్పించామని, లబ్ధిదారులందరూ తమ వివరాలను ఇందులో నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రాజోలి,గట్టు, రేవులపల్లిలో చేపల మార్కెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో నవంబర్ 3 జనంసాక్షి** వనపర్తి జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగించేందుకు, నవంబర్ 01 నుండి 30 వరకు, పోలీస్ యాక్ట్ నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జిల్లాలో డిఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడే కార్యక్రమాలు నిర్వహించడం కఠినంగా నిషేధం అని స్పష్టం చేశారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే బహిరంగ సమావేశాలు పూర్తిగా నిషేధించబడతాయి.

చట్టపరమైన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే, 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ విభాగం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ర్యాలీలు లేదా ధర్నాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణే మా ప్రధాన బాధ్యత. నిబంధనలు అందరూ పాటించాలి. ఉల్లంఘనలకు చట్టం ముందుందని ఎస్పీ అన్నారు.

**పోలీసు వాహనాల పార్కింగ్ షెడ్ నిర్మాణం పనులు పరిశీలించిన ఎస్పీ**

పోలీసు వాహనాల భద్రత, సిబ్బందికి సౌకర్యవంతమైన వాతావరణం ఆధునిక సదుపాయాలతో పోలీసుశాఖకు కొత్త రూపు సిబ్బందికి సౌకర్యాలు ప్రాధాన్యం

వనపర్తి జిల్లా సాయుధ దళ పోలీస్ కార్యాలయం ప్రక్కన పోలీసు వాహనాల నిల్వ, సంరక్షణ కోసం నిర్మిస్తున్న పార్కింగ్ షెడ్ పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ షెడ్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అధికారులతో సమగ్ర చర్చ నిర్వహించారు. వాహనాల సౌకర్యవంతమైన పార్కింగ్, భద్రతా ప్రమాణాలు, వర్షాకాలంలో రక్షణపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపుఎస్పీ, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి



**నర్వ నవంబర్ 3 (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలోని సోమవారం బీసీ ఎస్సీ ఎస్టీ జెఎసి,ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చట్టపరంగ చేర్చాలని తహసీల్దార్ మల్లారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయితే వారి జీవితాలలో మెరుగైన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణ హక్కులు దక్కుతాయని నారాయణపేట జిల్లా జేఏసీ కన్వీనర్ బలిజ వీరేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు, శ్రీపూరం ఈశ్వర్,జిల్లా కన్వీనర్ శివరాజ్,బీసీ నాయకులు బాలరాజ్,బజ్జన్న, రామన్ గౌడ్,మహేష్ గౌడ్ రాము అశోక్, పరుశురాం,ఏర్పుల అంజి,శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలి

- ఏఎంసి చైర్మెన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా నవంబర్ 3(జనం సాక్షి):**రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి లబ్దిపొందాలని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు. సోమవారం దామరగిద్ద మండలం అయ్య వారి పల్లి, కందెన్ పల్లి, చాకలోని పల్లి, లోకుర్తి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధర లభించడమే కాకుండా బోనస్ రైతులకు దొరుకుతుందని తెలిపారు.దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ పుట్టి ఇదప్ప,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, తహసీల్దార్,ఎంపిడిఓ ,కాంగ్రెస్ మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఆనంద్ గౌడ్



**మాగనూరు నవంబర్ 3 (జనం సాక్షి )** మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి వంద శాతం సబ్సిడీతో అందజేసినటువంటి 78000 ఉచిత చేప పిల్లలను సోమవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ అధికారులు, మత్స్య సహకార సంఘం నాయకులతో కలిసి నీటిలో వదిలారు, అనంతరం మాగనూరు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునికి, అధికారులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప, మత్స్య పరిశ్రమల సహకార సంఘం గ్రామ అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు, జిల్లా డైరెక్టర్ గేట్ హనుమంతు ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్ ఫిషరీస్ అసిస్టెంట్ అనిల్ కుమార్, గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు దండు అనంద్, కార్యదర్శి గడ్డం నరేష్, ,డైరెక్టర్ దండు బసవరాజ్, బులిమేని దేవప్ప, వర్కూర్ ఆంజనేయులు ,వాకిటి శ్రీనివాసులు ,వాకిటి వెంకటయ్య, పుంజనూరు మహదేవ్ టప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో అగ్నిప్రమాదం

**పటాన్చెరు నవంబర్ 2 (జనంసాక్షి)**

పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతం పాషా మైలారంలో సిగాచి పరిశ్రమంలో జరిగిన అగ్ని ప్రమాదం సంఘటన మరువకముందే మళ్లీ పటాన్చెరు పట్టణంలోని కెమికల్స్ పరిశ్రమలో ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని రూప కెమికల్స్ పరిశ్రమలో ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలోఅగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు పరిశ్రమలో ప్రమాదం జరిగిన సమయంలో కార్మికుల ఎవరూ లేరని సమాచారం.భారీగా ఎగిసి పడుతున్న మంటలను అదుపు చేసేందుకు ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది. ఘటన స్థలంలో మూడు ఫైర్ ఇంజన్‌లతో మంటలను అదుపుచేస్తున్నారు. భారీగా మంటలు చెలరేగడం తో పక్కనే ఉన్న శివతార ఫ్లోర్ మిల్ కు మంటలు చేరే అవకాశం ఉండడంతో పోలీసులు భద్రత సిబ్బందిని ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- నంగునూర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు మొలక వచ్చిన ధాన్యాన్ని పోసి రైతుల ధర్నా



**నంగునూరు నవంబర్ 03 (జనం సాక్షి):** మొలకెత్తిన దాన్యం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట పోసి నిరసన వ్యక్తం చేస్తున్నా రైతులు తమ రక్తం, చెమటతో పండించిన పంట కొట్టుకుపోవడం చూస్తూ రైతులు కళ్లముందే కదలకుండా నిలబడ్డారు. నంగునూరు మండలంలో విరుచుకుపడిన మొంథా తుఫాను రైతుల కలలను చిదిమేసింది. మార్కెట్ యార్డుల్లో, రహదారుల పక్కన, పంట మైదానాల్లో పోసి ఉంచిన వరి ధాన్యం వర్షం కారణంగా నీటిలో తేలుతూ పాడైపోతుంది. గత కొన్ని నెలలుగా వానల మధ్య పంటలు పండించేందుకు రైతులు అల్లాడిపోయారు. నష్టాలను భరిస్తూ, అధిక వడ్డీకి రుణాలు తీసుకుని విత్తనాలు, ఎరువులు, నీటి సదుపాయాల కోసం కష్టపడి పెట్టుబడులు పెట్టారు. పంట చివరకు కోత దశకు రాగానే, వరుణుడు మళ్లీ పరీక్ష పెట్టాడు. మార్కెట్ యార్డుల్లో కోసిన పంటను అమ్మకానికి ఉంచిన రైతులు ఒక్కసారిగా కురిసిన వర్షంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అనేక చోట్ల వరి ధాన్యం తడిసి రంగు మారి, మొలకలు రావడం మొదలైంది. కష్టపడి పండించిన పంట ఒక రోజులో నీటిలో కలిసిపోయింది. మా ధాన్యం కొందరికి ఆహారమైతే, మాకు ఆర్థిక భార మైంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం తడిసిపోవడంతో మార్కెట్8 యార్డుల్లో ధాన్యం నిల్వ చేయడానికి తగిన గోడౌన్లు లేకపోవడం రైతుల ఆగ్రహానికి కారణమైంది. "వర్షం పడకముందే కొందరు ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ తుఫాన్ వచ్చి అన్నీ చెడగొట్టింది" అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు రైతులు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా పంటలు పాడైన ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నష్టాల అంచనా వేయాలి అని రైతులు కోరుతున్నాయి. రైతుల ఆవేదనను తగ్గించేందుకు ప్రభుత్వం ధాన్యం నాణ్యతను పక్కనపెట్టి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తే కాస్త ఊరట లభిస్తుందని రైతులు అంటున్నారు. కోతకు వచ్చిన పంట పై వర్షం కురవడం అంటే రైతు కలల మీద మేఘం కమ్ముకోవడం వంటిదే. ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటించి, తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తేనే రైతన్నకు కాస్త ఊరట లభిస్తుంది.



# భక్తులందరిపై మార్కండేయుని కృప సమస్త శ్రేయస్సు ప్రసాదించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 03 (జనం సాక్షి):** మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై కొలువైన శివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించడంతో పాటు తీర్థప్రసాదాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శివ మార్కండేయ స్వామి ఆశీస్సులు మహబూబ్‌నగర్ ప్రజలందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శాంతి, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతిఒక్కరికీ స్వామివారి అనుగ్రహం కలగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు పల్లాటి బాలరాజ్, దాసు వెంకటేష్,వెంకటేష్, సుకుమార్, పద్మనాభుడు, బి.నాఖరాజు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాలకు విద్యుత్తు లైన్ పర్మిషన్లు ఇవ్వద్దు

**- కౌన్సిలర్ చైతన్య చౌహాన్**



**జడ్చర్ల, నవంబర్ 3 (జనంసాక్షి):** అక్రమ నిర్మాణాలకు విద్యుత్ లైన్ కనెక్షన్ పర్మిషన్లు ఇవ్వద్దని కౌన్సిలర్ చైతన్య చౌహాన్ అన్నారు. సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జడ్చర్ల డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల దినోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ చైతన్య చౌహాన్ 9వ వార్డులోని పలు కాలనీలలో విద్యుత్ సమస్యలపై స్థానిక ఏడికి గతంలో ఇచ్చిన వినతి పత్రంతో పాటు, ప్రస్తుతం వార్డులోని పలు కాలనీలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య చౌహాన్ మాట్లాడుతూ వార్డులో నిర్మిస్తున్న నూతన భవనాలకు విద్యుత్తు పోల్స్ లేకుండా మీటర్ వైర్లను కట్టెల ద్వారా అందించడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే అక్రమ నిర్మాణాలకు మీటర్ కనెక్షన్ ఇవ్వకూడదని, వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి 9వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఏడి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చర్యలు చేపడతామని తెలిపినట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సన్నీ, శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి కుటుంబ భరోసా చెక్కు అందజేత

**- ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్**



**సంగారెడ్డి, నవంబర్ 03( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకంలో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన మర్యాగు సురేష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడు రూ.10 కుటుంబ భరోసాలో ఉన్నాడు అతని కుటుంబానికి 152 వ భరోసా కు సంబంధించిన రూ. 1,60,000/- రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీధర్, జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ. కుటుంబ భరోసా పథకం సభ్యత్వమున్న ఫోటో గ్రాఫర్ మరణిస్తే కుటుంబభరోసా పథకం ద్వారా రాష్ట్ర సంఘం బాధిత కుటుంబానికి రూ. 1,60,000 అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసాపథకంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి , పుట్టి బాలరాజు పిఆర్ఓ బాలు, ఉపాధ్యక్షులు ఎండి గౌస్, సహాయ కార్యదర్శి నందకుమార్, వట్పల్లి నాల్కల్ సంగారెడ్డి చెందిన అధ్యక్షులు కార్యదర్శులు. పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 3 (జనం సాక్షి):** మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 3 నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ %-% 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# డయల్ యువర్ ఎస్పీకి ప్రజల అనూహ్య స్పందన

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 3(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 17 మంది ప్రజలు ఫోన్ల ద్వారా ఎస్పీ నేరుగా సంప్రదించి, వివిధ సమస్యలు, ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించారు.వచ్చిన కాల్స్ లో ఎక్కువగా భూ తగాదాలకు సంబంధించినవి కాగా మరియు ట్రాఫిక్ సమస్యలు, రాత్రిపూట పెట్రోలింగ్ పెంచాలని, గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, ఆరుబయట మద్యం సేవించటం ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని అట్టి




ఫిర్యాదులను ఎస్పీ గారు విని వాటినీ చట్ట ప్రకారం తప్పకుండా పరిష్కరిస్తామని వెంటనే సంబంధిత అధికారులకు స్వయంగా తెలియచేసి, అట్టి సమస్యలను సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తూ వాటిని పరిష్కరిస్తూ ఎస్పీ కార్యాలయానికి రిపోర్టు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే, కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థకు మరింత చేరువ అవ్వడానికి అవకాశం కలుగుతోందని, ప్రజల నమ్మకం పెరుగుతోందని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని, పారదర్శకంగా పని చేయడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.



## బీజేపీలో చేరికల అంశం అసత్యం

**- ఏదుల మండల బీఆర్ఎస్ నాయకులు**

**రేవల్లి, నవంబర్ 03 (జనంసాక్షి) :** ఏదుల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు అనే అంశం మీద మండల నాయకులు ఖండించారు. ఎవరైతే ఏదుల మండలం నుంచి బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన వ్యక్తులు గతంలో బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పని చేసినవారు కాదు. ఎక్కడ ముఖం చెల్లక బీజేపీలోకి వెళ్లారు కానీ, ఒక్క కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు కాంగ్రెస్ నాయకుని కూతురు మాత్రమే చెన్నారం గ్రామం నుండి బిజెపిలో చేరారు. చీర్కపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుని కొడుకు ఒక్కరు, గొల్లపల్లి నుంచి ఒక్కరు కూడా బిజెపిలో చేరలేదు.

అలాంటి తరుణంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 80 మంది భారీగా చేరికలు అని బీజేపీ ప్రచారం చేయడం హాస్యాస్పదం. నిజంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి చేరితే బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే వాళ్ళ పేర్లు ప్రకటించాలని ఏదుల మండల బిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేయడం జరిగింది. ఏదుల మండల కేంద్రం నూతనంగా ఏర్పడిన తర్వాత రాజకీయాలు పారదర్శకంగా అలాంటి వాతావరణం కలుషితం చేసే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ లు రమేష్ యాదవ్, సునీల్, ఉపసర్పంచ్ జమ్మి శేషయ్య, మండల సీనియర్ నాయకలు కృపాకర్ రెడ్డి, అబ్దుల్ మహమూద్, వార్డ్ మెంబర్ స్వామి, ఏదుల స్వామి పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 32 దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, నవంబర్ 03( జనం సాక్షి)**

జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని పరిష్కారానికి కట్టుబడి ఉండాలని అధికారుల ను ఆదేశించారు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాధురి, డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 3 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణాతీతం అని, కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,గోనెలా రఘు,పాల్గొన్నారు.

## కోర్టు భవనం మరమ్మతుకు తన నిధుల నుండి కేటాయిస్తా : ఎంపీ

**తూప్రాన్ నవంబర్3 (జనం సాక్షి):** తూప్రాన్ కోర్టు భవన మరమ్మతుకు తన ఎంపీ నిధుల నుండి రూ.15 లక్షలు కేటాయిస్తున్నట్లు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. కోర్టు భవన ఏర్పాటుపై ఆయనను కలిసిన తూప్రాన్ న్యాయవాదుల బృందంతో మాట్లాడారు. తూప్రాన్ న్యాయవాదులు ఈరోజు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలసి, తూప్రాన్‌లోని కోర్టు భవనానికి అవసరమైన మరమ్మత్తులపై చర్చించారు. తూప్రాన్‌లోని పాత మండల పరిషత్ కార్యాలయాన్ని కోర్టు భవనంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో, ఆ భవనానికి కావలసిన మరమ్మతుల అంశంపై ఎంపీ గారికి న్యాయవాదులు వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ గారు వెంటనే సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి భవన పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.15 లక్షలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ త్వరలో స్వయంగా తూప్రాన్‌కు వచ్చి కోర్టు భవనాన్ని పరిశీలించి, మరమ్మత్తు పనులకు తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ న్యాయవాదులు లాయర్ శ్రీనివాస్, అశోక్, బిజెపి నాయకులు జానకిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# విచక్షణ మరిచి జనంపై చిర్రు బుర్రు

## కొల్చారం మండల పంచాయతీ అధికారి ప్రవర్తన పట్ల విమర్శలు - ప్రశ్నించడమే ప్రజలు చేసిన తప్పా





**మెదక్, నవంబర్ 3 (జనం సాక్షి ):** ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకొనే ప్రజా సర్వెంట్స్... కింది స్థాయి ఉద్యోగులు పనిచేయకుంటే పర్యవేక్షించి పనిచేసేలా చూడాల్సిన పర్యవేక్షకులు... స్థాయి మరిచి ప్రజలపై గాడిదలు, వాటిని మేపడానికే గ్రామానికి వచ్చా అంటూ విచక్షణ కోల్పోయి మాట్లాడిన తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో పారిశు ద్ధ్యం పడకేసింది... గ్రామపంచాయతీ ట్రాక్టర్ మూడు నెలలుగా కదలడం లేదు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగానే చెత్త కుప్పలు పేరుకుపోయాయి. మురికి కాల్వలన్ని నిండుకుపోయి మురికి కూపంగా మారాయి. పంచాయతీ కార్యదర్శి గాని, ప్రత్యేక అధికారి గాని గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవు. ఈ విషయమై గ్రామస్తులు జర్నలిస్టులను పిలిచి కథనాలు రాయించారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రావడం లేదు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేయడం లేదు.. దీంతో గ్రామంలో మురుగు కాలువలు చెత్తతో నిండుకపోయి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి మురుగునీరు వస్తుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతో సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. విషయం తెలిసిన ఎంపీడీవో రఫిక్ ఉనిస్తా బేగం గ్రామానికి వెళ్లి సమస్య తెలుసుకోవాలని సమస్య పరిష్కరించాలని ఎంపిఓ కృష్ణవేణి ఆదేశించారు. దీంతో గ్రామానికి ఎంపీఓ కృష్ణవేణి వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలు అయింది. అప్పటికి పంచాయతీ కార్యాలయాన్ని సిబ్బంది కానీ పంచాయతీ సెక్రెటరీ గానీ తెరవలేదు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు గాని అధికారులకు గాని ఫోన్లో అందుబాటులో లేడు. ఎవరికి అందుబాటులో లేని సెక్రటరీ తో ఎలా పని చేయిస్తారని గ్రామస్తులు ఎంపీఓను నిలదీయడంతో ఆగ్రహించిన కొల్చారం మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరు గాడిదలే... గాడిదలు కాయడానికి వచ్చానంటూ కోనాపూర్ గ్రామస్తులపై చిర్రు బుర్రులాడారు. గ్రామస్తులు గాడిదలు... వాటిని వేపడానికి నేను గ్రామానికి వచ్చా అని గ్రామస్తులపై ఎంపీఓ ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు ఎంపీఓపై తిరగబడ్డారు. దీంతో సంగాయిపేట, తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు సదాశివుడు, ప్రశాంత్ లు జోక్యం చేసుకొని గ్రామస్తులను శాంతింప చేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. వారం రోజుల్లో గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఎంపీఓ కృష్ణవేణి సంగయ్యపేట, తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులతో గ్రామంలో తిరిగి గ్రామంలో సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, మాజీ సర్పంచ్ రమేష్, బి ఆర్ఎస్ నాయకులు బండి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి మల్లేశం గ్రామస్తులు వినోద్ పాల్గొన్నారు.

**పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్కు ప్రతిపాదనలు పంపిస్తాం**

**– మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి.**

ప్రజలకు అందుబాటులో ఉండకుండా, ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్కు ప్రతిపాదనలు పంపిస్తాం.

# విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు

**- రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర**




**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 03 (జనం సాక్షి ):** బాలబాలికలు చదువు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర పేర్కొన్నారు. సోమవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం షాషాబ్ గుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో పోక్సో ఆక్ట్, నిర్బంధ విద్యా హక్కు చట్టం, చైల్డ్ లేబర్, లీగల్ సర్వీసెస్ చట్టాలపై వివరించారు. ముఖ్యంగా బాల, బాలికలు పోక్సో చట్టాన్ని అవగాహన పరుచుకోవాలని సూచించారు. బాలలకు విద్య హక్కు చట్టాలను వివరిస్తూ బాల, బాలికలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి చదువు అవసరమని చదువుకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు ఏమైన సమస్యలు ఉంటే నేరుగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేవ్య, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

**- జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 3(జనం సాక్షి):** ఆయిల్‌పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా అన్నారు. సోమవారం జాజాపూర్ రైతు వేదికలో జిల్లా కో-ఆపరేటివ్ సింగిల్ విండో చైర్మన్ సెక్రెటరీ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి ప్రసాద్ డి ఏ ఓ జాన్ సుధాకర్ ఆర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు. ప్రతి మండలంలో పిఎసిఎస్ 100 ఎకరాలయం సాగు చేసి ప్రణాళిక చేసి సాధించాలని తెలిపారు ఆయిల్ ఫామ్ సాగు లాభాల గురించి సాయిబాబా మాట్లాడారు. 30 సంవత్సరాలు లక్ష్యాన్నికర ఆదాయం వచే పంట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన కో-ఆపరేటివ్ వెటర్నరీ శాఖ అధికారులు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రజావాణి కి 48 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 3(జనం సాక్షి):**



జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను అందజేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ప్రజల నుంచి అర్జీలను సేకరించి, వారి సమస్యలను సావధానంతో విన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఆయా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో 14 ఫిర్యాదులు




**నాగర్ కర్నూల్, నవంబర్ 3(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.

## మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**మల్దకల్ నవంబర్ 3(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన అమలుతీరును మల్దకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన రికార్డులను,సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతలను విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిశీలించారు. ఆహార నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్త చేశారు. ఎంపీడీవోతో పాటు పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ బీ, రామిరెడ్డి,పాఠశాలఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి

- మండల బీజేపి అధ్యక్షులు జిన్న భాస్కర్ రెడ్డి

**అల్లాదుర్గం నవంబర్ 3 (జనంసాక్షి)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పత్తి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం తక్షణమే పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని అల్లాదుర్గం మండల బీజేపి అధ్యక్షులు జిన్నా భాస్కర్ రెడ్డి అన్నారు. రైతులు పండించిన పంట చేతికొచ్చే సమయానికి వర్షాల వల్ల రైతులు పంటలు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు నష్టపోయిన పంటలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి నష్టపరిహారం చెల్లించాలని సోమవారం తహశీల్దార్ మల్లయ్యకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాల రాములు, బీజేవైఎం అధ్యక్షులు వడ్ల బాలరాజ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలకు నిరసన



**కొండాపూర్ నవంబర్ 3 (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భారత సైన్యం సాధించిన విజయాన్ని అవమానిస్తూ మాట్లాడిన మాటలకు నిరసనగా బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. సోమవారం మండల పరిధిలోనీ మల్కాపూర్ చౌరస్తాలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ను అన్ని విధాలుగా నష్టం చేసి మన భారత సైన్యం విజయం సాధిస్తే ఒక వర్గం ఓట్ల కోసం భారత ఆర్మీని అవమానించి మాట్లాడటం అంటే ఇది దేశాన్ని అవనించడమే అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమ్రాది యెల్లయ్య,జిల్లా నాయకులు గొల్ల మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్,మల్ల రెడ్డి,శ్రీనివాస్,హరికృష్ణ గౌడ్,సూర్య నాయక్,వెంకట్ రెడ్డి,మహేష్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవిహాల చట్టాల పైన అవగాహన సదస్సు

**వీపనగండ్ల, నవంబర్ 4 (జనం సాక్షి)**
మహిళ శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వీపనుగండ్ల మండల మహిళ సమాఖ్య ఆఫీసు నందు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివో ఏ, గ్రామ సంఘం అధ్యక్షురాలు బాల్య వివాహ నిషేధ చట్టం-2006, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం-2012, పాఠశాల,కళాశాల డ్రాపౌట్ అయిన బాలలపై ప్రత్యేక దృష్టి పెట్టుట విషయం గురించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కన్వీనర్ ఎం నరేందర్ వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు, అత్యవసర సమయంలో బాలల కొరకు ఉపయోగించల్సిన టోల్ ఫ్రీ నంబర్లు 1098,112, 100 అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో బాల్యవివాహలు జరగకుండా వాటిని పూర్తిగా అరికట్టేవిదంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళసమాఖ్య అధ్యక్షురాలు చిట్టెమ్మ,మండల మహిళ సమాఖ్య సిబ్బంది నాగరాజు,కాశినాథ్, వి.ఒ.లు, వివిధ గ్రామాల గ్రామ సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నారు.



# కార్మికుల వేతనాలు పెంచాలి : ఐఎఫ్‌టియు

**గట్టు, నవంబర్ 3 (జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచి పెర్మనెంట్ చేస్తామని మాట ఇచ్చారు. నేటికీ పెండింగ్లో ఉంది. అది ఒక్క దిక్కు నిత్యవసర సరుకులు ధరల్లో ఆకాశాన్ని అంటుతు ంటే మానెల సరి వేతనం మాత్రం కేవలం 9,500 మాత్రమే ఉన్నది. ఈ వేతనంతో మా కుటుంబా లను గడవడం కష్టంగా ఉంది అని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 50000 మంది కార్మికులు ఉన్నారు. వెంటనే మా సమస్యను పరిష్కరించాలని కార్మికులందరికీ పిఎఫ్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ఇంకా మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.
గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలి, సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26వ తేదీ ఇచ్చిన తీర్పురకరం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రకటించాలి, కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి సంవత్సరానికి రెండు జతల డ్రస్సులు చెప్పులు ఇవ్వాలి మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పచ్చర్ల తిమ్మప్ప కొండపురం నర్సింలు, గంజిపేట కోళ్ల అంజి, మదిలేటి తాంద్రపాడు, ప్రభుదాస్, పరంజ్యోతి, గోవిందు, నర్సింహులు, రాజేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమా సంగమేశ్వరుడికి వైభవంగా రుద్రాభిషేకం

**శివ్వంపేట నవంబర్ 3 జనంసాక్షి :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని పురాతనమైన శివాలయం ఉన్నది. ఈ ఆలయం ఎదుట భారీ వటా వృక్షాలు ఉన్నాయి. ఆ మర్రి చెట్ల నీడలోనే మహా దేవుడు ఉమా సంగమేశ్వర స్వామి గా వెలిశాడు. ఈ దేవాలయానికి కార్తీకమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి లోని జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమెత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజ జరిపిన తర్వాత శివుడికి సకృత ఆవార్తన రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన వైభవంగా నిర్వహించారు. అతర్వాత పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలు, పుష్పాలతో అభిషేకాలు జరిపి, మహాకాల రుద్ర స్వరూపాన్ని అద్భుతం ఆవిష్కృతం చేశారు. ఆ తదుపరి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు దీపాలు వెలిగించగా మరికొందరు దంపతుల వారిగా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరిం చారు. చివరగా ప్రధాన ఆలయంలో మంగళ హారతి, మంత్ర పుష్పం లను పాటించి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఆలయ నిర్వాహకులు గోళీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## వేచరేణి గ్రామంలో బీజేపీ మండల కార్యాశాల



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 03 :** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ పిలుపుమేరకు చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో వేచరేణి గ్రామంలో మండల కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా అధిక సంఖ్యలో పంటలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, రాష్ట్రంలో ఎక్కువగా చేర్యాల ప్రాంతంలోనే తుఫాన్ ప్రభావంతో పంట నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైతులకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే 6,7 తేదీలలో జనగామ జిల్లాలో చేపట్టిన దీక్షను విజయవంతం చేయాడానికి ప్రతి గ్రామం నుండి నాయకులు పెద్ద సంఖ్యలో ఈ దీక్షలో పాల్గొనలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, చేర్యాల పట్టణ అధ్యక్షులు కరక తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, సీనియర్ నాయకుడు ముచ్చంతుల సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఫంగ సిద్ధి లింగం, నాయకులు కుర్రారం బాల నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ చారి, మండల కార్యదర్శులు రవి చారి, గంధాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు గుంటి రాములు, మాచర్ల ప్రవీణ్ గౌడ్, కేతోజు సాయి కుమార్ చారి, బండారి ఐలయ్య, రాళ్ళబండి తిరుపతి, ముస్త్యాల శ్రీనివాస్,మారబోయిన మహేష్, నరేష్, అనిల్,సత్యం, కనకరాజు పాల్గొన్నారు.

## జెనెటిక్స్ విభాగములో గదరాజు జోషికి డాక్టరేట్

- ఓయూ నుంచి జెనెటిక్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్న కడవేరుగు వాసి

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 03 :**

సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరు గ్రామానికి చెందిన గదరాజు జోసఫ్-కనికర దంపతుల కుమారుడు గదరాజు జోషి ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసినందుకు డాక్టరేట్ ను అందించింది. ఉస్మానియా యూనివర్సిటీ లో జెనెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.విజయ్ కుమార్ పర్యవేక్షణలో అసెస్మెంట్ ఆఫ్ బ్లాక్ గ్రామ్ (విగ్నా ముంగో ఎల్. హేప్పెర్) జినోటైప్స్ ఫర్ ఎల్డ్ అండ్ ఎల్డ్ కాంట్రిబ్యూటింగ్ ట్రైట్స్ అండర్ డ్రాట్ స్ట్రెస్ కండీషన్ అనే అంశం పై పరిశోదనలు చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ జోషి కి డాక్టరేట్ అందించినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు తెలిపారు. ఈ సందర్భం గా జోషి మాట్లాడుతూ ఇంకా ఈ అంశంపై లోతుగా పరిశోధనలు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జోషిని యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందిం చారు. డాక్టరేట్ పట్ట పొందినందుకు వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. దరువు ఎల్లన్న, దుర్గం భాస్కర్ జోషిని ప్రత్యేకంగా అభినదించారు.

## వైభంగా ప్రతిష్ఠాపన

**కొమురవెల్లి: (జనం సాక్షి) :** కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో మూడు రోజుల పాటు జరుగుతున్న రుక్మిణి వేణు గోపాల సహిత ఆంజనేయ స్వామి వారి ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గాడిచర్ల తిరుమల రావు కుటుంబ సభ్యులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ పూజ నిర్వహణ శ్యాం ప్రసాద్ శర్మ అయినాపూర్ గారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందువాసిలో ఉచిత పశు వైద్య శిబిరం

**గట్టు, నవంబర్ 3 (జనం సాక్షి)**
గట్టు మండలం ఇందువాసి గ్రామములో భవిష్య భారత్ ఎల్.టి.ఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలోఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి పృథ్వి మాట్లాడుతూ పశు వైద్యాధికారులు ఇచ్చే సలహాలు మరియు సూచనలు పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటిని సకాలంలో పాటించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పాడిద్వారా లాభాలు కూడా పెరుగుతాయి. పశువైద్యాధికారుల ముఖ్య సూచనలుపశువులకు సమయానికి టీకాలు వేయడం చాలా ముఖ్యం. ఫుట్ అండ్ మౌత్ డిసీజ్, హెచ్ఎస్, బి.క్యూ వంటి టీకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. నట్టల నివారణ మందులు మూడుసార్లు సంవత్సరానికి తప్పక ఇవ్వాలి. ఇవి అంతర, బాహ్య పరాన్నజీవుల నుంచి రక్షణ కల్పిస్తాయి






అన్నారు. వైద్యులు సూచించిన విధంగా కృత్రిమ గర్భధారణ సేవలు తీసుకోవాలి. ఇది మెరుగైన సంతానాన్ని పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. దాణా, ఆహార నియంత్రణలో పశువైద్య సలహా తీసుకోవడం వల్ల పశువుల పాలు, మాంస ఉత్పత్తి పెరుగుతుందని, పశువుల్లో జ్వరం, కుంటుతనం లేదా ఆహారం తినకపోవడం వంటి లక్షణాలు గమనిస్తే వెంటనే సమీప ప్రభుత్వ పశువైద్య ఆస్పత్రిని సంప్రదించాలి రైతులకు తెలియజేశారు. ప్రభుత్వ సేవలు, సాయంగ్రామీణ, పట్టణ ప్రాంతాల రైతులందరికీ ఉచిత చికిత్స లభిస్తుంది. ఆదాయ పరిమితి లేదు అన్నారు. నివారణ చర్యలు పశువుల నివాస ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. పశు వైద్యాధికారులు సూచించిన ఈ చర్యలను తరచుగా పాటించడం పశువుల ఆరోగ్యం, ఉత్పాదకత, మరియు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది అన్నారు. పశు వులకు 80 మంది రైతులు,వైద్య పరీక్షలు చేయించారు. మొత్తం 204 పశువులకు వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పృధ్వి భవిష్య భారత్ సిబ్బంది అక్బర్ హాలింపాష, సి ఓ వాల్మీకి, చిరంజీవి గోపాల మిత్ర నాయకులు శివశంకర్ గౌడ్, పరమేష్ నాయుడు, గంగాధర్, రామాంజినేయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**అమీన్ పూర్, నవంబర్ 03(జనం సాక్షి)**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో పురాతన దేవాలయం ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.



ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో అమీన్పూర్ గౌడ సంఘం సభ్యులను ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపాలిటీ మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు హాజరయ్యారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్ ను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**మెదక్, నవంబర్ 3 (జనం సాక్షి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్య నారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కోకా పేటలోని హరీష్ రావు స్వగృహంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సోమవారం కొల్చారం మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి హరీష్ రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ముత్యం సంతోష్ కుమార్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, ఏడుపాయల మాజీ డైరెక్టర్ నంగునూరి గౌరిశంకర్ గుప్తా, సీనియర్ నాయకులు పోతంశెట్టిపల్లి సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

# బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం

- భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే
- కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం



**అమీన్పూర్, నవంబర్ 03, (జనం సాక్షి)**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన రూ. 1.35 కోట్ల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చేర్యాలలో వైభవంగా తులసీ కళ్యాణం..

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 03 :** కార్తీక శుద్ధ ద్వాదశినీ పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం రాత్రి తులసి ఉసిరల,ధాత్రీ నారాయణ కళ్యాణం అశేష భక్తుల అత్యంత భక్తి శ్రద్ధలతో అర్చక స్వాములు శేష చార్యులు రాజు స్వామీ, వేణుగోపా లాచారిలు అభిషేకం జీలకర్ర బెల్లం యజ్ఞోపవీత ధారణ మంగళసూత్రం దీపోత్సవంను వైవిధ్యంగా వైదిక సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. దీపాలను స్వస్తిక్,తిరునామాల రూపంలో కోవెల అంతా వెల్గించారు. ఈ కల్యాణోత్సవం లో సరోజని, పద్మ, సరస్వతి, లక్ష్మి లత కరుణ సానిత గందే నర్సయ్య భాగ్యలక్ష్మి, నర్సింహులు, విజయ, రాజేశం, నరేందర్, శీను, అనిల్, భార్గవితోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో అన్ని రకాల వసతులు

- శ్రీ మాధవానంద స్వామితో జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 03 (జనం సాక్షి)**
రామ్ నగర్ రామ్ మందిర్‌లో చర్చించారు. ఆలయ ప్రాంగణంలోఆశ్రమానికి సంబంధించిన పనులు పూర్తి చేసి అన్ని రకాల వసతులు కల్పిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్‌లో ఆశ్రమం వసతుల పై చర్చించారు. ఆశ్రమంలో అన్ని రకాల వసతులు సమకూర్చేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న, నారాయణ, తోపాజీ అనంత కిషన్, పవన్ పంతులు, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీస్ లక్ష్యం

- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ క్రైమ్ నవంబర్ 03 (జనం సాక్షి):**
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, స్వయంగా ప్రజల నుంచి వచ్చిన 11 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలకు తక్షణ న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులు చట్టపరంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం, నమ్మకం పెంపొందుతుందని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పారదర్శకంగా సేవలందించడం కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు.





## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అల్లాదుర్గం నవంబర్ 3 (జనంసాక్షి)**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అన్నారు. పార్టీల కతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అంధజేస్తుందని ఆయన అన్నారు. సోమవారం అల్లాదుర్గం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారికి అందజేశారు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్,కిసాన్ సెల్ నాయకులు బేతయ్య,కాంగ్రెస్ నాయకులు కొంక శ్రీశైలం,చెన్నప్ప, ప్రభు,సురేష్ గౌడ్,వీరప్ప ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 132 ఫిర్యాదులు

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 3 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 132 ఫిర్యాదులు అందాయి. ఇందులో ఎక్కువగా ఇందిరమ్మ గృహాల మంజూరు కొరకు 60 దరఖాస్తులను అర్జీదారులు అందజేశారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు కూడా వివిధ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళా మృతి

**వీపనగండ్ల, నవంబర్ 04 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సింగనమణి అంజనమ్మ ప్రమాదవశతు బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాదులో కుమారిని దగ్గర ఉండి మేస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తుండగా రెండు రోజుల క్రితం గ్రామానికి వచ్చిన ప్రమాదవశాత్తు మంచినీళ్ళ బావిలో జారిపడి మృతి చెందినట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై కే.రాణి కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై రాణి తెలిపారు.మృతదేహాని పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# పత్తి కొనుగోలు మొదలైనప్పటి నుంచి తేమ శాతం పేరుతో వేధిస్తున్నారు



**- రహదారిపై రైతుల కన్నెర్ర**

**మానవపాడు, నవంబర్ 3 (జనం సాక్షి )**
పత్తి కొనుగోలు మొదలైనప్పటి నుంచి తేమశాతం పేరుతో అధికారులు వేధిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఉండవెల్లి మండలం శివారులోని సోమవారం జాతీయ రహదారిపై పత్తి రైతులు ధర్నా నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై నాలుగు కిలోమీటర్ల మేరకు ఇరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు వచ్చి రైతులతో మాట్లాడి ధర్నాను విరమింప చేయడంతో వాహనాలు కదిలాయి. ఈ సందర్భంగా వివరాల్లోకి ముందుగా వెళితే ప్రభుత్వం కాపాస్ కిసాన్ వెబ్సైట్లో కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే చూపిస్తుందంటూ, అధికారులు పత్తి కొనుగోలు చేయకపోవడంతో రైతులు అగ్ర వ్యక్తం చేశారు. కొనుగోలు చేయకపోతే రోడ్డుపై ధర్నా విరమించమని చావనైనా చస్తామని రైతులు హెచ్చరించారు. ఈ విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఉండవెల్లి మండలం ఓ కాటన్ మిల్లులో కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఆధ్వర్యంలో కింటాకు రూ 8,110 ల చొప్పున ఎకరాకు 12 క్వింటాలు చొప్పున కొంటామని గత సోమవారం నుంచి కొనుగోలు ప్రారంభించింది. ఉన్నట్టుండి ఎకరాకు ఏడు క్వింటాలే కొంటామని కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు చెప్పడంతో రైతులు కన్నెర్రా చేశారు. దీంతో రైతు సంఘాలతో కలిసి 44వ జాతీయ రహదారి ను దిగ్బంధించారు. అధికారుల హామీ ఇవ్వడంతో శాంతించారు.

**కపాస్ కిసాన్ వైఫ్ సెట్ లో మార్పు**

**: కార్యదర్శి ఎల్లస్వామి**

కాపాస్ కిసాన్ వైట్ సెట్లో మార్పు జరగడంతో ఎకరాకు 12 క్వింటాల స్థానంలో 7 క్వింటాల్ కొనుగోలు చేయాలని రావడంతోనే రైతులు ధర్నా చేసిన విషయం వాస్తవమే అని మార్కెట్ కార్యదర్శి ఎల్లస్వామి తెలిపారు. ప్రతి సోమవారం మాత్రం రైతుల నుంచి ఒక ఎకరాకు 12 క్వింటాల పత్తి కొనుగోలు చేస్తారని, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని మార్కెట్ యాడ్ కార్యదర్శి ఎల్ల స్వామి తెలిపారు. రైతులు, అధికారుల సూచనల మేరకు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

## వైద్య సహాయానికి ఎల్ఓసీ ఎంతో ఆసరా

**- వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 03 :** వైద్య సహాయానికి ఎల్ఓసి ఎంతో ఆసరాగా నిలుస్తుందని వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి అన్నారు. చేర్యాల మండలం లోని వీరన్నపేట గ్రామానికి చెందిన లింగం కు నిమ్స్ హాస్పత్రిలో వైద్య చికిత్స అవసరం ఉన్నందున విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ బిక్షపతి వెంటనే తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన



రూ.50 వేల ఎల్ఓసీ పత్రాన్ని ఆసుపత్రికి వెళ్లి అందజేశారు.

## రైతులు వడ్లను అరబెట్టడానికి పాల్థిన్ కవర్లను వాడాలి

**- సింగల్ విండో చెర్మన్ మురళీధర్ రెడ్డి**

**ఖిల్లా ఘనపురం, నవంబర్, 3 (జనం సాక్షి ):**
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వారి ధన్య కొనుగోలు కేంద్రాలని సోమ వారం సింగల్ విండో చెర్మన్ కేసిరెడ్డి మురళీదార్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. మొదటగా గట్టుకుడిపల్లిలో స్థానిక మండల అధికారులు నాయకులతో కలసి కొను గోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మల్కాపూర్, మనజీపేట, షాపూర్, ఉప్పర్పల్లి, సూరయిపల్లిలో వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి చెర్మన్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వారి ధన్య కొనుగోలు కేంద్రాలను రైతులు అందరూ వినియోగించుకోవాలని ప్రతి వారి గింజను ప్రభుత్వం కొంటుంది, రైతులు వడ్లను అరబెట్టకోవడానికి పాల్థిన్ కావర్లను వడాలని భూమి పైన వడ్లను



అరబోస్తే సన్నటి ఇసుక రాళ్లు వస్తాయి వచ్చే అవకాశం ఉంటుంది అది తూకం సమయంలో అవకాతోవకాలు కావచ్చు కావున పాల్థిన్ కావర్ల పైనే వడ్లను అరబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో జిల్లా డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చెర్మన్ క్యామా రాజు, సింగల్ విండో కార్యదర్శి కృష్ణ,, డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి,ఆగారం ప్రకాష్, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమంపై సమీక్ష

**- ఆస్పిరేషనల్ బ్లాక్స్ అధికారి ఆలగు వర్షిణి**









**గట్టు,నవంబర్ 3 (జనం సాక్షి)**
గట్టు మండల కేంద్రంలో నిర్దేశిత వివిధ రంగాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించేందుకు జిల్లాలోని గట్టు మండలంలో అమలు చేస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం విజయవంతం చేయాలని ఏబీపీ జిల్లా అధికారి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి అలగు వర్షిణి జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంకు జిల్లాలోని గట్టు మండలం ఎంపికవడంతో జిల్లా అధికారిగా ఉన్న ఆమె సోమవారం పర్యటించారు. గట్టులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పోషణ, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో చెప్పుకోదగ్గ పురోగతి సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏబీపీ లోని 39 అంశాలు కీలక పనితీరు సూచీలుగా పేర్కొనడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి, సంబంధిత శాఖల అధికారులు ప్రతి సూచీలో సాధించిన పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అనంతరం నల్లగట్టు తాండలో అంగన్వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రం నిర్వహణకు సంబంధించిన వివిధ రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధార్ ఎన్రోల్మెంట్ పెంచాలని, లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు, గర్భిణీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, చేనేత జౌళి శాఖ అధికారి గోవిందయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ఇతర మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ హన్వాడ నవంబర్ 03 (జనం సాక్షి):**
మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం వేపూరు , ముని మోక్షం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చి వారి ఆర్థిక భరోసాను మరింత బలోపేతం చేసిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని, ఎక్కడైనా వ్యక్తిగతంగా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని , ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడింది, కాబట్టి అందరూ ప్రభుత్వ విధానాలనే నమ్మాలి" అని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, వేముల కృష్ణయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, మైత్రి యాదయ్య, వేపూర్ వంకం యాదిరెడ్డి. గండిటీ నర్సిములు, రఘు దాసరి, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దతు ధర .. బోనస్ చెల్లిస్తుంది : ఎమ్మెల్యే

**పాపన్నపేట, నవంబర్ 3 (జనంసాక్షి):**
అన్నదాతలు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర,బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సూచించారు. సోమవారం అన్నారం,ఎల్లాపూర్,యూసుఫ్ పేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తాలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం దాటకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నిర్వహకులు తూకంలో పారదర్శకత వహించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రాజు,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు



ప్రభాకర్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు శ్రీకాంత్ రెడ్డి,సుఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయాలని సూచించారు. జిల్లా అధికారుల సమన్వయ సమావేశం. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. పలు అంశాలపై అదికారులకు దిశా నిర్దేశ్యం చేశారు. స్థానిక శాసన సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చర్చించి కొత్త గా ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వేగంగా పరిష్కరించండి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్**



**వనపర్తి బ్యూరో నవంబర్ 3 జనంసాక్షి**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్‌తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

**వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా**
వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు.

# రైతు సంక్షేమానికి కృషి

శాఖ సిబ్బంది, మార్కెటింగ్ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**- రాచాలపల్లి - మాదారం రహదారి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**ఉర్కొండ నవంబర్ 03, (జనం సాక్షి)**
ఉరుకొండ మండలంలోని రాచాలపల్లి నుండి మాదారం వరకు రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం జరుగుతున్న రహదారి పనులను నేడు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెంపొందించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ రహదారి పూర్తయ్యే సరికి రవాణా సౌకర్యం మెరుగై, రైతులు తమ పంట ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి పనుల పట్ల చూపుతున్న ఆనందం తనకు ప్రేరణగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా దృఢంగా ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముంపు రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**- ప్రజావాణిలో వినతిపత్రం అందించిన రైతులు**



**వనపర్తి /ఘనపురం నవంబర్ 3 జనంసాక్షి**
గణపురం మండల కేంద్రంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ముంపు రైతులు కలెక్టర్ కార్యాలయం, ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్,ప్రత్యేక అదనపు కలెక్టర్ (భూ సేకరణ) కలిసి వినతి పత్రం అందజేశారు.ఘనప సముద్రం రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న భూముల రైతులు జూన్ జూలై నెలలలో అవార్డు కాపీలపై సంతకం చేయడం జరిగిందని నేటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా బ్యాంకులో వారి ఖాతాలో డబ్బులు జమ కాలేదని.సంతకం చేసిన వారం రోజులలో డబ్బులు మీ ఖాతాలలో జమ అవుతాయని చెప్పి సంతకం చేయించుకోవడం జరిగినది, కానీ నేటి వరకు రైతులకు ప్రభుత్వం నుండి ఒక్క రైతుకు కూడా ఖాతాలో డబ్బులు జమ కాలేదు. ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్, ప్రత్యేక అదనపు కలెక్టర్ భూ సేకరణని కలిసి వినతి పత్రం అందజేశారు. రిజర్వాయర్లో ముంపునకు గురైన భూములకు డబ్బులు రావడానికి అధికారికంగా కార్యాచరణ పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు టోకన్స్ పంపడం జరిగిందని,తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి సామ్యానాయక్, నల్లమద్ది రవీందర్ రెడ్డి, నల్లమద్ది ,నరసింహారెడ్డి, బండారి శేషయ్య, ధోరెటి మల్లేష్, బద్దని చెన్నయ్య, బెస్త గోపాల్, కటిక శ్రీనివాసులు, గగ్గలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆగారం గణేష్, కోరమోని వెంకటస్వామి, మేతరి బాలస్వామి పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

కున్సి గ్రామ శివారులో ఎస్ఐ నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా విచారించారని తెలిపారు. నిందితులను విచారించగా వారి వద్ద నుండి12.4 కిలోల గంజాయి, 2 మోటార్‌సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నిందితులందరినీ న్యాయ స్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుల్లో నారాయణపేట వాసులు సయ్యద్ అజార్ అలీ, మొహమ్మద్ సుఫియాన్ షా,కనిగిరి విశాల్ ,కర్ణాటక యాదగిరికి చెందిన ఉమేష్ ,సోనియా,లల్లన్, సమీర్ సయ్యద్, మహారాష్ట్ర షోలాపూర్ కు చెందిన తుకారాం, సమీర్ , అక్షయ్ ఉన్నారని వివరించారు.గంజాయి స్మగ్లింగ్, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని ఎస్పీ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై జీరో టాలరేన్స్ విధానాన్ని అమలు చేస్తుందని గంజాయి సాగు, రవాణా, విక్రయంవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తు చెడగొట్టే మాదకద్రవ్యాల నుండి సమాజాన్ని రక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా ఇలాంటి చర్యలను గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న డీఎస్పీ నల్లపు లిం గయ్య పర్యవేక్షణలో మక్తల్ సిఐ రామ్ లాల్, కృష్ణ నవీద్, టాస్క్ ఫోర్స్ పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ పోలీసులు గోప్య నాయక్ , టి. రాఘవేంద్ర గౌడ్, ఎం. రామస్వామి, ఎన్. అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**- బీసీ రిజర్వేషన్ సాధన సమితి**



**కృష్ణ, నవంబర్ 3 (జనం సాక్షి):**
బీసీ లకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి డిమాండ్ చేసింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా, కృష్ణ మండలంలో తాసిల్దార్ శ్రీనివాసకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ బలిజ వీరేష్ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలో రిజర్వేషన్స్ పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు ఈశ్వర్ జేఏసీ నాయకులు వాల్మీకి శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ ఆంజనేయులు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శివరాజ్ ,శ్రీనివాసులు, అశోక్, ఏర్పుల ఆంజనేయులు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.